గోలకొండ పత్రిక

ప్రతి బుధవారము శనివారము ప్రకటింపబడును.

REGISTERED No. N. 45 | హైదరాబాదు—దక్కన్. | REGISTERED No. M. 2185

సంపుటము ౨ } విభవ సంవత్సర చైత్ర బ॥ ౯ శనివారము (౧౪ ఏప్రిల్ ౧౯౨౮) { సంచిక ౯౧

మహమ్మదు

మహమ్మదీయ మతస్థాపకుడు

పదుమూడు శతాబ్దముల క్రిందట మహమ్మదు మక్కాయందు జనించెను. అతని తల్లిదండ్రులు బాల్యముననే మృతినొందిరి. పితృవ్యుడగు అబూతాలీబు మహమ్మదును కడు గారాబమున పెంచుచుండెను. అబూతాలీబు అరబ్బీదేశమున మిగులశక్తి సంపన్నుడును కీర్తివంతమునగు ఖురేషు వంశనాయకుడు. ఆకాలప్రజలవలె మహమ్మదొక పాఠశాలకుపోయి యెఱుంగడు. కాని యతడు బాలునివలె గన్పట్టుటలేదు. వాని శాంతతయు, గంభీరభావమును మున్ముందీతని విశుద్ధ జీవితమును ప్రకటించు సాదక్ అమీన్ (సత్యసంధుడు) అను బిరుదములను సంపాదించెను. అతని మానసము ప్రకృతియందు లీనమయి శాంతి నాపేక్షించుచుండెను. మహమ్మదు హీరాయను గుహను జొచ్చి సమాధిస్థుడయి సృష్టిపై చిత్ర్యములను నిజతత్త్వమును వరయజొచ్చెను. ఆనాటి విషయలోలత్వ, విగ్రహారాధనము నాగరకత, హేయసాంప్రదాయములు అతనికి శాంతయు విముఖతయు నొసగూర్చెను. యౌవనమున విగతభర్తృకయగు ఖదీజాను వివాహమాడెను. ఖదీజా మహమ్మదుకన్న పదునేడేండ్లు పెద్ద. ఆమె మహమ్మదు సత్యసంధతయు, శుద్ధజీవనమును ప్రేమించి పరిణయ మాడెను.

వివాహానంతరము గూడ నితడు తపోనిష్ఠుడై హీరాగుహను చేరి యొక్కొకతరి వారములకొలది యచటనె కాలము గడుపుచుండెను. ఖదీజా తనపతి యసాధారణ తేజోవంతుడని యెఱిగి అతని నిష్ఠ నంగీకరించెను. మహమ్మదు భగవంతుని సందేశమునకు నియుక్తుడయ్యెను. హీరాగుహ యందాతనికి జ్ఞానోదయమయ్యె. కాని ముందు కార్యము తెలియుటకు గోచరింపలేదు. యెక్కడ కేగవలయు? ఎవరివద్దకు పలయును? తటాలున ఖదీజా యతని మనస్సునకు స్ఫురించెను. తక్షణమె యిలుజొచ్చి భగవత్సందేశమును తెల్పుటకయి తాను నియుక్తుడగుటయు ఆమెకు తెలిపెను. ఇట్టి తరుణమున పూజార్హుడును పితృసముడునునగు తాలిబును చేరలేదు. సోదరుడగు నలీని తలపలేదు. అబలయగు ఖదీజా సాహచర్యమున శాంతిని సహాయమును గనెను. ఆహా! కాలవైపరీత్యము! ఈ మహమ్మదే స్త్రీ జాతి సత్త్వమునకు ఘాతకుడని గదా నిందింపబడుచున్నాడు నేడు.

ఒక చిన్నగుట్టపై నెక్కి తీక్ష్ణతేజము గప్పుచును యెడారియందలి సోదరదేశీయులకు తన సందేశము నెఱిగింప జొచ్చెను. జీవనమును నత్ప్రవర్తనమునకు నిదర్శనమును మదర్పించి బోధించెను. హేయములగు వివిధ విగ్రహములను విడువ ప్రార్థించెను. అబ్రహాము నిర్మించిన పవిత్ర దేవాలయమును, అశుచి యొనర్పబడెనని యెలుగెత్తి చాటెను. భగవంతుని దాసుడను అతని కరుణాసందేశవాహకుడనని వేడెను. కాని వినిరా? అనుసరించిరా? లేరు.

మహమ్మదును యెక్కెకెక్కెని దూషించిరి. పైని మిసిరి. పలువిధముల అవమానించిరి. ఒకతెవ్వి యతని మార్గమున ముండ్లు పఱచును. అతడా కంటకములను మెల్లగ దారినుండి తీసివేసెను. విషాన్నపానములొతనికిడిరి, ఎన్నియో యిలాంటి సంకటములకు గురిజేసిరి తుదకాతని బహిష్కరించిరి. అన్నిటిని శాంతవినయములచే నోర్చికొనెను. భగవంతుని దాసుడు దేవుని సేవయందెట్టి కష్టములనైన సహింప వలయును. ఈ నవీన సందేశమంగీకరింపలేదు. కొందఱతని ప్రాణముల కొరకు కక్కుర్తిపడిరి. అలీ యాతనికయి తన ప్రాణము అర్పింప సిద్ధపడెను. కాని వారికి మహమ్మదు రక్తమే కావలెనంట.

కాబాచూర్గమున పొంచియుండి కొందఱతని పై రాళ్లురువ్విరి. గాయములయి నెత్తురుగార తెలివి దప్పి నేలబడెను. అంతుల కింతకయిన నాగ్రహము చెనా? నిసుమంతయైన విసుగుకొనెనా? రక్తసిక్తమగు పెదవులనుండి క్షమాసూచక వాక్యములే వెలువడెను.

„పాపచిన గొట్టినదిట్టిన
పడుచుండు రు గాని
పరమ భాగవతులు బా
ధొడబడరుమారు బలుకగ.”

ఇక శిష్యవర్గము పోలుచున్న దుర్వస్థలాతని చెవి కనుడినను పడుచుండెను. నారున్న పానములు లేక శుష్కించుపసి యసువుల బాయుటయు; కరపాదములు పెద్దబండల మోపుకొని యన్నయైన త్యజింతురా ప్రాణములనైన బాయుదురాయని మండుచున్న యిసుకపై బడద్రోయబడుటయు నతడు వినవలసి వచ్చెను. దృఢచిత్తులగు నాశిష్యులిందు కైన చలింపలేదు. పెదవులపై మందహాసము చిందుచునే ప్రాణము లర్పించిరి. వారినోట „మహమ్మదు” „అల్లా” యను రెండువాక్యములే వచ్చుచుండెను.

ఉమ్మరు మక్కాయందుండువాడు మంచి కసరతు భీమబలుడు. రౌద్ర స్వభావుడు మహమ్మదన్న నిలువెల్ల మండుచుండెనాతనికి. ఒకనాడు తన సోదరు ఖురాను గీతముల బాడుచుండ అతడువినెను. అతని కోపమునకు మేరయేలేదు. „నీవుగూడ మాయదారి మహమ్మదు మాయల జిక్కితివా” యని గర్జించెను. వెంటనే సూర్యు డస్తమించుటకు మున్నె యా మాయావిని నస్తంగతుజేసి కలోక కల్యాణ మొదగూర్తునని ఘోరవ్రతముగ బల్కెను. ఉమ్మరువంటి వాని యింటగూడ వీనిరూపముచే.

భయంకర ప్రతిజ్ఞాదీక్షితుడయి, కత్తి చేబూని మహమ్మదు గృహాంతరము నిరాటంకముగ జొచ్చెను.

జొచ్చి తెలుకోకలుగా నిలిచెను. ప్రార్థనా పూర్వకముగ పరమేశ్వరుని మంగళ నామమును కర్ణామృతమును మధుర స్వనమాలిని చెవిసోకను చేయుచున్న కిరణాలను జారె. అనుమధుర గానమును వినజొచ్చెను. ఒక వింత మార్పొదవ కలవలపడి సంక్షుభిత మానసుడయి యుక్తి నిలువబడెను. ఆ మధురధ్వనియొక్క తన్నిని యడుగుల చప్పుడు వినబడెను. కట్టెకట్టెదా జారవచ్చిన మహమ్మదుడు నిలిచి ప్రేమ పూర్వకముగ నాలింగనమొనర్చెను. షియా సత్యుడగు మహమ్మదుని సన్నాల స్రవంతి ఉమారాల కంగితమున గాద్గదిక మొనగ తన ఘూతుకోద్యమము వెలిబుచ్చెను. ఇస్లాము జయింపబడెను. మహమ్మదు ఇపుడు ముసల్మానుడు

కొన్ని దినము లిట్లే గడచెను. ఒకనాడు ఇద్దరు పథికులు కడుబడలి మదీనాకు జేరిరి. వారిలో నొకడు మక్కానుండి ఖురేషులచే వెడల గొట్టబడిన మహమ్మదు. రెండవాడతని శిష్యుడగు అబూబకర్ జమల్ మహమ్మదుని జూచి యుప్పొంగిపోయి వినయ శ్రద్ధలతో యతని సందేశమును విని యాతిథ్య మొసగిరి. ఆనాటి నుండి మదీనా యిస్లాముకు నెలవయ్యెను. వెలి పెట్టబడిన మహమ్మదిపుడు అరబ్బీదేశమున కంతటికిని రాజు. అతనికి పట్టుపాటిదహో రాజభవనము చిద్రకసనముతె చీనాంబరములు. ఆపట మట్టిరపు యిస్లాము నకు కేంద్రస్థానము. ఖురాను సందేశ మింతటితోనుండి దేశదేశములకు వ్యాపించి మించెను.

(వింధ్యావళి)

విజ్ఞాపనము

శ్రీ శేషాద్రి రమణకవులు

మేము ప్రసిద్ధ సంస్కృత నిఘంటువులగు మేదిని, హారావళి, త్రికాండ అమరశేషము ఏకాక్షర నిఘంటువులకు తెనుగు అర్థములు వ్రాయుచున్నారము. క్రీ శ ౧౮౭౮ లో బొంబాయిలో ముద్రితమైన నాగర ప్రతినిజూచి మాతృకలు వ్రాసికొంటిమి. నాగరి ప్రతిలో తప్పులు విశేషించి యుండుటచే శుద్ధమగు పాఠ స్వరూపము నిర్ణయించుట కష్టముగనున్నది. సర్వశబ్ద సంబోధినియను ఆకారాది నిఘంటువును బట్టి చూడ మేదిని నిఘంటువున కిదివఱకు కర్త మొకరేని వ్రాసి యుండునేమో యని తోచుచున్నది. ఒకవేళ నున్నచో పరవస్తువారి ఆర్య గ్రంథాలయములో నుండవచ్చును. త్రికాండ అమర శేషములో గొంత తెనుగు అర్థముతో ప్రచురింప బడినట్లును కొంతభాగమే పత్రికలోనో బాల్యావస్థలో జదివినట్లు మాకు జ్ఞాపకముగలదు. ఈ నిఘంటువున ప్రత్యంతరములు గలవారుగాని మాకు తోడ్పడి మా యుద్యమమునకు సహాయభూతులుగా ప్రార్థించెదము.

దాసబోధ

శివాజీ చక్రవర్తి గురువులగు సమర్థ రామదాస మహర్షి రచించినది అనువాదకులు కోణకంచి చక్రధరరావు పంతులు గారు

ఈ మహాగ్రంథము నందలి విషయములు గ్రంథ ప్రశస్తి ప్రత్యేకించి యొక పుస్తకముగా ప్రచురించి పాఠక లోకమునకు అందీయనున్నారము. దాసబోధ వేదాంత గ్రంథము (రచనము) ఇందు శివాజీ కాలము నాటి సాంఘిక రాజకీయ పరిస్థితులు స్పష్టముగా తెలియును. భక్తి యోగమువలన గడతేరు విధమీ గ్రంథములో స్పష్టముగా జెప్పబడినవి. ౫౦౦ పుటల గ్రంథ విషయములతోడను ౫౦ పుటల సమర్థుని సంపూర్ణ జీవితముతోడను గ్రంథము వెలువడనున్నది. దాదాపు గ్రంథమంతయు డెమ్మీ సైజులో ౬౦౦ పుటలుండును. ఇది కాకతీయ గ్రంథముల పక్షమున ముద్రింపబడి చందాదారుల కొసంగ బడునని యు పాఠక లోక మాదరింప వలయునని యు గోరెదము.

అఖిలభారత హిందూ మహాసభ

హిందువులారా! మూఢాచారములను వదలి కొనుడు సారముగా సంస్కరించుకొనుడు

బ్రాహ్మణులు తమ యాధిక్యతను వదలుకొన వలెను

శుద్ధిసంఘటన లత్యావశ్యము

హిందువులారా! మూఢాచారములను వదలి కొలాను సారముగా సంస్కరించుకొనుడు

జబ్బల్‌పూర్, లో న్నివిలు ౮ అఖిలభారత హిందూ మహాసభ దానికై నిర్మింపబడి అత్యంత రమణీయముగా నలంకరింపబడిన పెద్ద పందిరియందు సమావేశ మయ్యెను, ప్రతినిధులును ప్రేక్షకులును సభలో కిటకిట లాడుచుండిరి అనేకమంది స్త్రీలు సభలో నుండిరి

ఆహ్వాన సంఘాధ్యక్షుడగు మధుర ప్రసాద్ గారు హిందూసభయొక్క ఉద్దేశ్యములను సంగ్రహముగా వివరించెను శుద్ధి సంఘటన, నిమ్న జాత్యుద్ధరణకై యీ మహోద్యమము జరుగుచున్నది గాని, ఇతర జాతులతో తగాదా లాడుటకును, హిందువుల ప్రత్యేక అధిక్యమును స్థిరపరుచుటకును ఉద్దేశింప బడ లేదని యాతడు వచించెను. వంశ పరంపరను గతముగా వచ్చుచున్న మూఢ విశ్వాసములను వదలి సమయానుకూలముగ, ఆచారములను సంస్కరించుకొన వలసినదని యాత డుద్బోధించెను,

శ్రీ శంకరా చారిగారు ఉద్యమము జనాభీష్టకరమును, మంగళ కరమును నగుగాక యని యాశీర్వదించిరి

సభాధ్యక్షుడగు కేల్కార్ గారి యుపన్యాసము నందలి ముఖ్యభాగము లివి.

సంకుచితము కాదు,

మనము హిందూసభలో పాల్గొనుటచే జాతీయతకు విరుద్ధముగా ప్రవర్తించు చున్నామని కొందరను చున్నారు, ఇది సత్యము కాదు హిందూసభలో చేరిన వారందరు మొదట భారతీయుల మనియు తరువాత హిందువులమనియుకే, తలచుచున్నారు, జాతీయతకును హిందుత్వమునకును నిజ్జ భేదము కల్పింపరాదు ఇది సంకుచితోద్యమమని మనమీద దాడి వెడలువారికి భయపడక మనమీ యుద్యమమును సాగించవలెను.

శుద్ధి

ఈ యుద్యమము దైవ కృపచే శీఘ్రముగా ప్రబలుచున్నది కొన్ని కొన్ని రాష్ట్రము లీ విషయమై యుదాసీన భావమును వహించుట దుఃఖకరము. మహమ్మదీయులు తమ మత ప్రచారకులద్వారా నియుద్యమము మహోత్సాహముతో సాగించవలెను

బ్రహ్మచర్యాశ్రమముయొక్క ప్రచారము

మహారాష్ట్ర దేశమున సతారా జిల్లాలోని యాశ్రమము ప్రశస్తమైన పని చేయుచున్నది ఈ సంఘమువారు బ్రహ్మచర్యము, నియమము మొదలగు భావములను బోధించుచున్నారు వీరు చేసిన కృషివలననే అనేకవేల గ్రామములు హిందూధర్మము నవలంబించిరి.

సనాతన ధర్మమనగా నేమి?

సనాతన మతమునకు రెండర్థములు కలవు పూర్వమునుండి మన మన్నవరకు సాగుచున్న మతము సనాతన మతము ఇది పుట్టి యెంతకాల మయ్యెనో యెవ్వరును చెప్పలేరు రెండవ అర్థము శాశ్వతముగ నిలుచు మతమని ఎన్ని బాధలు వచ్చినను, ఎన్నెన్ని మతములు మన దేశమున ప్రబలుచున్నను మన మతమునకు చలనము లేదు ఏల? అన్ని మతధర్మముల లోని గొప్పతనము మన మతము స్వీకరించినది. అనార్యులను ఆర్యులనుగా చేసినది హిందూమత సౌధమునకు అనేక క్రొత్త సౌధములు చేర్చబడినను, అసలు మూల సౌధము మాత్రము కదలలేదు దాని పునాదులు మిక్కిలి దృఢముగా వేయబడినవి మనమతి మింతవిశాలమైన దగుట వలననే మిల్లరు కన్యవంటి వారికిని దానియందు స్థానము కలదు మన మతము నిటీవల ఆవరించిన సంకుచిత భావము, మౌఢ్యము దానిని వీర్యహీనముగా చేసినవి మిల్లరు కన్యవంటివారు మన మతములో చేరుట స్వామి వివేకానందుడు మొదలుపెట్టిన పనియొక్క పరిణామ మనియే చెప్పవలెను,

సంఘటన

సంఘటన శుద్ధికంటె ముఖ్యమైనది. శుద్ధికి అంతముకలదు సంఘటన కంతములేదు. సంఘటన యనగా హిందువులు తమ సంఘమును బలిష్ఠము చేసికొనుట, పునర్నిర్మించుట యనియర్థము ఇదిచేయుటకు హిందువులలో వివిధ వర్గములు సైత్రి సహవాసమున మెలగ వలెను ఈ భేదము లనర్థకములు,

అస్పృశ్యతా నివారణము

బ్రాహ్మణ బ్రాహ్మణేతరుల మొదట తమ విరోధములను పరిహరించుకొన వలెను. ఈ విరోధములు మత సంబంధమయినవి కావు ఇటువంటిదే అస్పృశ్యతా నివారణమునూను ఇదివరకే చాలపని జరుగుచున్నది. ఇంకను అస్పృశ్యత నశించి పోవువరకు మనము ప్రయత్నించవలెను. దేవాలయములోనికి అస్పృశ్యులను రానిచ్చుట లేదు ఈ విషయములో బ్రాహ్మణులు తమ యాధిక్యమును వదలుకొనవలెను గర్భగుడి మైల పడునని యే బ్రాహ్మణుల భయమైనయెడల, యింతమట్టుకు మాత్రమే పోవచ్చునని యొల్ల నిర్ధారణ చేయరాదు! తామును అంతకంటె లోపలికి పోకుండ మానుకొన వలెను

సంఘ పునర్నిర్మాణము

ఇప్పుడు సంఘమును బాగుపరుచుటకు అనేక ప్రయత్నములు జరుగుచున్నవి, శారీరక, మానసిక, ఆధ్యాత్మిక శక్తి వృద్ధికై మనమింకను ప్రయత్నములు సలుపవలసి యున్నది వ్యాయామ సంఘములు చాల స్థాపింప బడవలెను.

శుద్ధి నిమ్న జాత్యుద్ధరణ సభలు

రాత్రి శుద్ధి నిమ్నజాత్యుద్ధరణ సభలు, శ్రీ శంకరాచారి, డాక్టరు మూంజీల అధ్యక్షతను జరిగెను.

డాక్టర్ మూంజీగారు హిందూ సంఘటనకు మూలము అస్పృశ్య నివారణ యని నుడివెను హిందువులు మహమ్మదీయులు క్రైస్తవులు నీ అస్పృశ్యులను తమ మతములలోనికి లాగుకొనుటకు ప్రయత్నించుచున్నారు ఈ 6 కోట్ల జనమును యెవరు తమలో కలుపుకొన గలుగుదురో వారు భారత దేశమున బలవంతు లయ్యెదరు. కావున కేవలము దయాళుత్వము వల్ల కాకపోయినను, స్వార్థమునకైనను యీ మహాజనులను మనలో కలుపుకొనుట వివేకము అని చెప్పెను

ఈ ఉదయము మూగ్గురు హిందు మతమును కరించిరి శంకరాచారిగారు పురోహితుడుగా నుండెను.

నా. గౌరీశంకరవర్మ అండుకో.

మాపద్ద రెడ్డికుల నిర్ణయచంద్రికయు, నావిర్ల వారి సంస్కృతాంధ్ర, గ్రంథములును ఇంగ్లీషు, ఉర్దూ స్కూలు పుస్తకములును, అమ్మబడును

ఈ క్రింది వాటికి ఏజంటుగా నున్నాము,

ఆంధ్ర దిన పత్రిక, మద్రాసు సం॥ చందా 28—8—0
,, అర సం॥ చందా 14—4—0, నెల చందా 2—8—0 ఆంధ్ర వారపత్రిక సంవత్సరము చందా 4—12—0 భారతి సచిత్రమాస పత్రిక, సం॥ చందా 7—2—0 కృష్ణాపత్రిక, సం॥ చందా 4—12—0 శ్రీవైష్ణవ పత్రిక, సం॥ చందా 2—8—0 ఆరోగ్య ప్రకాశిక, సం॥ చందా, రు 2—0—0, నీలగిరి పత్రిక చందా 4—8—0 వీ పీ కర్చులు ప్రత్యేకము

ఆంధ్ర బుక్కు డిపో,

నెం—, అనికెన్ని పెద్దగడియారం చౌరస్తా దగ్గర హైదరాబాదు దక్కన్.

భారత రైతుల దురవస్థ

జి. టి. గారటుగారు

"విదేశ విషయములు"లో నిట్లు వ్రాయుచున్నారు.

భారత దేశములో రైతువారి పద్ధతి ఇంచుమించు అర్ధభాగము వ్యాపించి యున్నది. ఇది చిరకాలమునుండి యున్నది. ఇంకను చిరకాల ముండియుండును. ఇయ్యది స్వారాజ్యము పొందుటకు కనుమూలను గాని, ప్రతినిధులను గాని, కాంగ్రెసు మహాసభను గాని ప్రతిపక్షమువారైనను రైతుయొక్క సహాయమును గ్రహించి రైతే తన కోర్కెలను వెల్లడింపక తప్పదు. ఆంగ్లేయుల రయితు క్షేమమునాశించి ఒకవేళ విదేశీయుల యుద్దేశముతో ఏకీభవింప లేకున్నను రయితు పట్ల సానుభూతి చేయ గలిగితిమని నమ్ముచున్నాను. ౧౯౦౯ సంవత్సరములో నిజాము ప్రభువుగారు ఇట్టి అభిప్రాయమునే వెల్లడించి యున్నారు. ఆ మాత్రము ననుసరించుటయే తమకు రాజ్యము చేయవలసి యున్నదని చెప్పిరి. వ్యవసాయదారులు నానావిధ కోర్కెలను కలిగియున్నారు. పన్నులను వసూలు చేయుటయందు తొందర కలుగ జేయకుండుట యొకటి, కరువు, ప్లేగు, మొదలగు మరణములు సంభవించినప్పుడు సహాయము చేయుట రెండవది, విస్తృత సాగు బుద్ధితో కలహముల పరిష్కరించుట మూడవది, న్యాయవాదులు, అప్పులవారు, భూస్వాములు మొదలగు వారినుండి రక్షించుట నాల్గవది. పంజాబు మొదలగు అన్ని ప్రాంతములలోని రైతులు హెచ్చు కోర్కెలను కోరుచున్నారు. ఆయినను నిజాము ప్రభువుగారు వెలిబుచ్చిన సూత్ర విషయములను మనము చూడవలయును.

హెచ్చు పన్ను

భారత దేశములో ప్రభుత్వము గొప్ప భూస్వామి. భూ ఫలింపజేసిన ధాన్యాదుల తీసుకొను వాడు కాదు. జమీందారుల యధీనమునున్న భూములకు తప్ప తక్కిన రయితులనుండి యుక్తముగా యిచ్చునట్లు భూమి సత్తువను బట్టి పన్ను తీసుకొనుచున్నారు. ఇది రాష్ట్ర ప్రభుత్వముల యధీనమున నున్నది. భూమి ఫలవంతమును బట్టి భూమి అనేక తరగతులుగా విభజింపబడి యున్నది. ప్రతి ఇరువది ముప్పది సంవత్సరముల కొకసారి పన్నులను మార్పు చేయుచుందురు. మిట్టపల్లపు భూములకు మూడు మొదలు పదునొకండువరకు యుక్తముగా పన్ను చెల్లింపవలసి యుండును. ఆ పన్ను ఎంతో స్వల్ప భూమియున్నను పన్ను యివ్వవలసినదే యుండును.

తొలుత ప్రభుత్వమువారు భూమి శిస్తుపైననే ఆధారపడి యుండిరి. మాండలిక ప్రభుత్వ విధానము పైననే నియమింపబడినది. కొన్ని పరగణాలలో కలెక్టరే ప్రధాన మండల ప్రభువు. శిస్తు వసూలుకై యాఫీసు లేర్పడియున్నవి. అప్పుడు వృత్తి పన్ను విదేశ సరుకులపై పన్ను మొదలగు వానివలన భూమి శిస్తు మొత్తములో అయిదవ భాగము మాత్రమున్నది. ౧౯౨౧ వ శతాబ్దములో బయలుదేరిన రివిన్యూపద్ధతి యీ కాలమునకు తగినది కాదు. హెచ్చు వ్యయముతోను చొచ్చునది. రయితు యుద్దేశమును బట్టి భూమి పన్ను యందు కొన్ని కష్టములు కలవు. రయితులలో నిట్టి పన్ను తలకొక వ్యవసాయముపై నాధారపడియున్న చిన్న వ్యవసాయదారుని కష్ట మపారము. డాక్టరు మానుగారు పూనా జిల్లాలో జరుగుచు వచ్చుగ ఫలించిన కాలమందు సహితము కూటికి లోటుగానున్న రయితులు పెక్కుమంది యున్నారని నుడివి యున్నారు. బజారులందు ధాన్యధరలు తక్కువగా చూచినను ప్రభుత్వమునకు పన్ను చెల్లించుటకు గాను రయితులు కొంతవరకు ధాన్యములను నమ్ముకొనక గాని యివ్వలేని గతియందున్నారు. లేక యీ సరుకు నమ్ముటకు వైశ్యుల దగ్గరనుండి అప్పు పుచ్చుకొనవలసి యున్నది.

దక్షిణమున గ్రామములందు కరణములు పన్ను వసూలు చేయుచున్నారు. వారి యధికారము మిక్కిలి హెచ్చుగానుండును. వారు కొన్ని చిత్రాలను పుట్టించి యున్నారు. విస్సా చేయుటకు అనేకమంది వ్యాపారస్థులు వచ్చుచుందురు. వీరివలన అయిష్టులైన రయితులు యిక్కట్టుల పాలు కావలసి యున్నది. అంగ్ల రయితులు కొన్ని స్థానములలో వ్రాయుటకే అయిష్టము చూపుచుండిరి. వారికన్న ౫౦ వ వంతు భూమి లేకయున్నను వారి ఫలింపజేయు ఫలితములో నూరవ భాగము లేకయున్నను అధికార వర్గముయొక్క బాధ హెచ్చుగానుండును. ఇందువలనబట్టి రయితు ప్రభుత్వము వారిచేత పన్నుల వసూలుకై యిబ్బందిపడి తొలగుట లేదని యెవరు చెప్పగలరు?

కరువులు

మునుపటి నూరు సంవత్సరములనుండి పల్లెలన్నిటిలో పన్నులు వసూలు చేయుచుండినను ప్రభుత్వమువారు యుటపడి యీ గ్రామ సులయమును కనుపించరు. ఒక బడిగాని, ఒక బావిగాని ఒక వసతి గృహముగాని యీ పరిసరమున గానుపింపదు. అతివృష్టి అనావృష్టుల వలన సంభవించెడు కరవులనుండి రక్షించుటకు అధిక వ్యయముతో ఏర్పరచబడు ప్రభుత్వ విధానము, అయ్యది భగవంతుని కృపను విడచుచున్నారు.

౧౯౪౩ వ సంవత్సరమున బెంగాలు కరవులో ప్రభుత్వము దానములకై ఏర్పడి యుండలేదని తెలిసి యున్నది. అప్పుడు శ్రీయుత ... దేవారియును ... గుల సహాయమును కొంతవరకు కాపాడగలిగిరి.

తరచు కొటకములు కొటపట్టయిన ప్రదేశములలో సహితము ఇప్పటికిప్పుడు కొన్ని సదుపాయములు చేయబడు చున్నవి. కాని తగిన విధి లేక యున్నవి. రయితులవేలు కరవుకాలముల ధాన్యములను తెచ్చి సహాయపడును గాని తరువాత కరవుకాడ కొంత ముగుచుండును. ఒక వత్సర భోజ్యమును దాచుకొను వాడు కలఁడు గింజలైన లేకుండ అమ్ముకొని ఒకమారు వర్షములు లేక యుండిన కరవు నొందు చున్నాడు.

నిజాము ప్రభువుగారు న్యాయవాదుల నుండియు, అప్పులవారి బారినుండియు, భూకామందులనుండియు, రైతును రక్షించు చుండవలెనని చెప్పినది న్యాయమే కాని ... ప్రభుత్వ విధానము న్యాయవాదులు అప్పులవారిని వృద్ధిచేయుచున్నది. వారి కేవిధమైన తోడు ... కాపాడు చున్నది. న్యాయవాదులు తెచ్చిన కలహము మీద ముట్టినంతను ... అప్పులవారి శక్తి అతిశయము. న్యాయము పొందుట దేవ దుర్లభము.

రైతులు అప్పుల పాలగుటకు కారణము తెలిసి కొనుటకు తగిన సాధనములు లేకున్నవి. బ్రిటిషు ప్రభుత్వ కాలమున అప్పుబాధ అంతకంతకు హెచ్చు చున్నది. క్షీణదశ సంఖ్య కేసుల సంఖ్య కని పెట్టిన మొదలు రైతుల అంతః కలహములు హెచ్చుచున్నవనియు వారిని రక్షించు చున్నామని చెప్పుట సరిగాదని ... వారి నష్టములను తొలగించుటకు తగిన యేర్పాటులు చేయలేదని తేలుచున్నది.

వివిధ విషయములు

పాకీవారి సమ్మె

ఏప్రిలు ౧౧ వ తారీఖున పాకీవారు, ౩,౦౦౦ మంది పనులను మానివేసిరి గ్రామమంతయు దుర్వా సనచే రోగ భూయిష్టముగా నున్నది. కలరా మొదలు గు వ్యాధులచే నిన్నరాత్రి కొందరు చనిపోయినట్లు తెలిసినది. జీతము వృద్ధి చేయ బడునని వాగ్దానము చేసినగాని పనులకు పోమని వారు ఖండితముగా చెప్పు చున్నారు.

హౌరా మునిసిపల్ వైస్ ఛైర్మన్ గారి యాధ్యక్షతను పాకీవారి సంఘ ప్రతినిధులు కమిషనర్ గారితో మాట్లాడిరి. సమ్మె మానివేసిన రోజుల పాకీవారి కష్టనిష్ఠురములను విచారించుట కొరకు సంఘము నియమింప బడునని అభయ మివ్వబడెను. కాని పని వారొప్పుకొన లేదు, గాన రాజీ కుదుర లేదు.

సి. యఫ్, ఆండ్రూస్ గారు అప్పుడచ్చటనే యుండిరి. హౌరా పాకీవారి జీతములు కలకత్తా వారితో సమానముగా చేయబడినగాని పరిస్థితులు చక్కబడవని యతడు చెప్పెను.

తుర్కీ మతము

తుర్కీ నేషనల్ అసెంబ్లీవారు మతమునకును రాజ్యాంగమునకును సంబంధ ముండకూడదను చట్టమును ఏకగ్రీవముగ నామోదించ బడినది.

ఆంగ్లో ఈజిప్టు ఒడంబడిక

ఆంగ్లో ఈజిప్టు ఒడంబడికను గూర్చి కనడాకును ఇంగ్లాండుకును జరిగిన రాయబారములను ప్రకటించ వచ్చునని మెకంజీకింగుగారు దెలిపిరి. కామన్సు సభ్యులందరకు తెలియునటుల ఈ రాయబారము లన్నిటిని కామన్సు సభలో ప్రకటింప వలెననిరి.

ఇటలీ, తుర్కీ, గ్రీసు సహకారము

ఇటలీవల ముస్సోలిని, టర్కీవల ఇస్మెత్ పాషా, గ్రీసువల మెటక్సాస్ గారు మాట్లాడిరట ఇండియాలో విశేషమున్న దనుచున్నారు. లెవాంటైను ప్రజల ఆశయములను గాపాడుకొనుటకు తామందరును సహకారముతో ప్రవర్తింప వలెనని గోరుచున్నారని తెలియుచున్నది. ఇదంతయు జూచి వీరు ముగ్గురును ఒడంబడికను జేసికొనెదరేమో యని తలంచుచున్నారు.

అస్సాము రాష్ట్ర శాసనసభ

అస్సాము రాష్ట్ర శాసన సభలో మహమ్మదలీగా నుపపాదించిన తీర్మానము సారము నిర్బంధ ప్రారంభోచిత విద్యాభివృద్ధికై ౫౦ లక్షల కాంక్షను చేయబడెను. స్వరాజ్య పార్టీ సభ్యులు సభా బహిష్కారములందు పాల్గొనకుండ సభా బహిష్కరణము చేయుచుండిరిగాని, యీ తీర్మానమునకు అనుకూలముగా వోటు నిచ్చుటకై సభలో హాజరై ఇతర అనధికార సభ్యులతో పాటు వోట్లు నిచ్చిరి.

వినాయకసా వర్కర్

బొంబాయి ప్రభుత్వమువారి యనుజ్ఞను బొందిన ఇదివరకు రత్నగిరియందున్న వినాయక సావర్కరు గూడు వారములకై బొంబాయికి వచ్చెసిరి.

బట్లర్ కమిటీ

కాశ్మీర సంస్థానమునందు మకాము చేసియున్న దేశీయ సంస్థానముల విచారణ సంఘమువారు శ్రీనగరులో అనేక ముఖ్యమైన ప్రదేశముల సందర్శించిరి. కాని నైజాము రాష్ట్రమునకు వచ్చినప్పుడు మాత్రము అజంటా గుహల నేల దర్శించలేక పోయిరో తెలియకున్నది.

ఎం. కె. పిళ్లైగారు

కొచ్చిను శాసన సభ్యులగు ఎ. కె. పిళ్లైగారు అఖిలభారత దేశీయ సంస్థాన ప్రజా మహాసభ కార్యదర్శిగ నియమింప బడిరి. త్వరలో ఇంగ్లాండునకు పోగ నున్నారు.

బొంబాయి మిల్లు పనివాండ్ర సమ్మె

సింప్లెక్సుమిల్లు హిందూ పనివాండ్రు తమకిచ్చు కూలి మహమ్మదీయులకిచ్చు కూలికన్న తక్కువగ నున్నదని అధికారులకు ఫిర్యాదు జేసిరట. ౧౧ వ తేదీన వేతనము లిత్తుమని అధికారులు సమ్మెదారుల కెరింగించిరి వేతనములు తక్కువగనున్నందున కస్తూరిచందు మిల్లు నేత పనివాండ్రు గత వారము నుండి సమ్మెగట్టి శాంతముగ పనిజేయు యితర పనివాండ్రను గూడ పనిలోనుండి బయటకు రప్పించుటకు తీర్మానించుకొనిరి పోలీసు సిబ్బంది సిద్ధముగ నున్నారు.

ఆంధ్రరాష్ట్ర గ్రామ పంచాయతీ సంఘ మహాసభ

రాజమహేంద్రి వరమున ఏప్రిలు ౧౦ వ ఆంధ్రరాష్ట్ర పంచాయతీసంఘ మహాసభ సమావేశమైనది. గ్రామములలోని పన్నులను యినాముల మీదను, గ్రామ నౌకరుల మీదను దేవస్థానపు కమిటీలను బదులుగా దేవాలయముల ధర్మ నిర్వహణ విషయములోను, పిటిషను వ్రాయువల వ్యవసాయము, పారంబోకులు, ప్రాంతముల గ్రామ కంకముల విషయములోను యీ పంచాయతీ సంఘములు సహకారము నొసంగుట కుత్తరువు లొసంగ వలెనని తీర్మానింపబడినది

భూమి శిస్తులలోనుండి రూపాయకు ఒక అణా చొప్పున పన్ను ఏర్పాటుచేసి పంచాయతీ సంఘముల నిధికి యిప్పించ వలయునని తీర్మానింప బడినది.

ఇండియను ఫినలుకోడ్డు ప్రకారము జరీమానాలను విధించుటకు అధికారము యిప్పించ వలయునని నిర్మానింప బడెను, తూర్పు గోదావరి పశ్చిమ గోదావరి జిల్లాలలో నట్టమంతయు సుకాణములు తగ్గించవలయునని తీర్మానింప బడెను.

సర్ జగదీశ బోసుగారి పశ్చిమదేశ సంచారము

సర్ జగదీశ చంద్రబోసుగారు సతీ సమేతులై, శరీరక శాస్త్ర పరిశోధకునితో సహా మంగళవారము నాడు బయలుదేరి బొంబాయి మీదుగా ఇంగ్లాండు బోవుచున్నారు. డనీవాలో అంతర్జాతీయ సభకు హాజరయి పిమ్మట యూరపు దేశమునందు తన పరిశోధనల గూర్చి ఉపన్యసించెదరు.

జనీవా సభకు భారత ప్రతినిధి

జాతి సమితి సంఘమువారి పత్రిక హెడ్స్వేలను పత్రిక ఇట్లు వ్రాయుచున్నది:— జనీవాసభకు భారతదేశ ప్రతినిధిగ ఆంగ్లేయుని నియమించుట భావ్యముగాదు. భారతీయునే ప్రతినిధిగ నియమించవలెను.

సూర్యాపేట

పట్వారీ గిర్దావరుల విచారణ — సూర్యాపేట సభలు

(స్వకీయ విలేఖరి)

జమాబంది

ఈ తాలూకా జమాబంది జరుగుతున్నది. మౌల్వి తాలూకాదారు గారు చాల చకచకగా పనులను జరుపుచున్నారు పటేలు పట్వారీల మీదను గిర్దావరుల మీదను ముఖ్బరీ దరఖాస్తులు వీరివద్దకిరాగా వీరు చాలా కఠినముగా విచారణ సలుపుచున్నారు. ఇచ్చట తక్కిన అధికారులవలెగాక వీరు సాధారణ న్యాయబుద్ధి గలవారనియు, కొంచెము నిదానముగా విచారణ జరిపినచో అత్యుత్తములుగా నెంచ బడదగిన వారనియు జనవాక్యము.

సభల సమావేశము

రాబోవు తీరు నెల చివరవారమున ఇచ్చట కేంద్రసంఘ చతుర్థ సమావేశము, ద్వితీయ గ్రంథాలయ సభ, వైశ్యులసభ, భజనసమాజము వారి కోత్సవము, వర్తకసంఘ వారి కోత్సవము, స్త్రీలసభ, స్థానిక గ్రంథాలయ వార్షికోత్సవము, జరుగు ననియు, తెలియుచున్నది

ఆహ్వాన సంఘము

పై సభలు జరుపుట కొరకు అహ్వానసంఘము స్థాపింప బడినది దీనికి శ్రీయుత రామకృష్ణారావు బి ఏ ఎల్ ఎల్. బి గారు అధ్యక్షులుగను, శ్రీయుత కొమరగిరి సీతారామచంద్ర రావుగారు ఉపాధ్యక్షులును, శ్రీయుతులు వేంకటేశ్వరరావు బి ఏ, భువనగిరి లక్ష్మయ్య, యామా రామనరసయ్య గార్లు కార్యదర్శులుగను ఏర్పడి యున్నారు. స్థానిక ప్రముఖులు పలువురు సభ్యులుగ చేరియున్నారు

కేంద్రసంఘ కార్యదర్శి

వీరు గతసోమవారము రాత్రి మోటారు బండిలో ఇచ్చటికి వచ్చిరి మంగళవారమిచ్చటి ప్రముఖులతో సభల విషయమున మాట్లాడిరి బుధవారము నాటి మోటారు బండిలో నల్లగొండ మార్గమున హైదరాబాదు వెళ్లిరి. వీరికి అహ్వాన సంఘోపాధ్యక్షులగు శ్రీ కొమరగిరి సీతారామచంద్ర రావుగారును శ్రీ సూర్యనారాయణ రావుగారును ఆతిథ్య మొసగిరి

వర్తక సంఘాధ్యక్షుడు

ఇచ్చట వర్తక సంఘమునకు అధ్యక్షులుగా నుండిన యామా అనవయ్య గారు చనిపోయిన తరువాత వారిస్థానమున అధ్యక్షు నెన్నుకొనుటకు గాను గ్రంథాలయ మందిరమున సభ మంగళవారము రాత్రి జరిగినది ఇదివరకు ఉపాధ్యక్షులుగా నుండిన శ్రీ రాఘవాచార్యులుగారు అధ్యక్షులుగా నెన్నుకొన బడిరి

భజన సమాజము

ఇచ్చటి శ్రీవేదాంత భజన సమాజము చాల తృప్తికరముగా పనిచేయు చున్నది. వారమునకు రెండు మారులు రాత్రివేళ జనులు మందిరమునకువచ్చి హార్మోనియము, తబ్లా మున్నగు సాధనములతో భజన సల్పుచుందురు సోమవారము రాత్రి జరిగిన సభకు చాలమంది వచ్చియుండిరి. కేంద్రసంఘ కార్యదర్శి గారు కూడ వచ్చియుండిరి. ఈ గ్రామమున నింతటి సమాజము ద్వారా ఈశ్వరభక్తిని ప్రోత్సహించు చున్న మహానీయులు వంద్యులు.

గోలకొండ పత్రిక

విభవ సంవత్సర చైత్ర బ॥ ౯

శనివారము

నవాబు హైదరు నవాజ్ జంగు

ఆర్థిక శాఖామంత్రులగు నవాబు హైదరు నవాజ్ జంగుగారి ఉద్యోగకాలము మరొక సంవత్సరము పెంచబడుట మిక్కిలి సంతోషావహము. నిజాం రాష్ట్ర రాజ్యాంగాభివృద్ధికి శ్రీ హైదరీగారు చేసిన అమూల్యసేవ గత పదేండ్లలో భారతీయులందరికి విదితమే. వీరి కార్యములను విమర్శించినచో ముఖ్యముగ వివిధ పరిపాలక శాఖలలో నేడు రాష్ట్రము యొక్క మేలి మార్పును ప్రతి సంవత్సరము జరుగుచునే యున్నది. నిజాంరాష్ట్ర రాజ్యాంగములో అర్థిక వ్యవస్థను ఆమూలాగ్రముగ మార్చి కేవల వ్యాకరణ, గ్లాన్సీదొరల యాజమాన్యమున నహార్థియు కే చెందవలసి యున్నది.

హైదరునవాజు జంగుగారు మొట్టమొదట ౧౯౨౧వ సంవత్సరమున హైదరాబాదు నగరమునకు నిజాము ప్రభువు వారిచే ఆహ్వానింపబడి, ఆర్థిక శాఖామంత్రికి సహాయముగా అకౌంటెంటు జెనరలుగా నియోగింపబడిరి. తరువాత ౧౯౨౨ లో సర్ గ్లాన్సీగారు సెలవుపై ఇంగ్లండునకు బోయినప్పుడు వారిస్థానే ఆర్థిక మంత్రిగా నియోగింపబడిరి. గ్లాన్సీగారి బదులు పనిచేసిన కొలది కాలములోనే ఆర్థిక విధానమ్ములో వివిధములగు మార్పులు జరిపి ప్రభుత్వమువారి ప్రశంసకు పాత్రులైరి. హైదరీగారి కార్య నిపుణతను, వారి యధికారియగు గ్లాన్సీగారే యిట్లు నుగ్గడించిరి—

"స్థానిక పరిస్థితులననుసరించి, వ్యయము యుక్తముగ పరిమితికి దేవనది. తనతో సంబంధముగల అన్ని విషయములను బరిష్కరించుటలో ఆర్థికశాఖ కధికారము యీయ్య బడినది"

హైదరీగారి ఉద్యోగ స్వీకారమునకు పూర్వము అమలులోనుండిన ఆదాయ వ్యయముల పద్ధతి, వివిధ పరిపాలక శాఖల ఆర్థిక స్థితులు, గమనించినవారికెల్లరకు నీ మార్పుయొక్క ప్రాశస్త్యము తెల్లము కాగలదు.

నాటినుండి హైదరీగారి యాజమాన్యమున, హైదరాబాదు ఆర్థిక విధానము నానాటికి అభివృద్ధిగాంచి, నేడు మంగళకరమగు పరిస్థితులతో కూడుకొనియున్నది. రాష్ట్రపు ఆదాయము హెచ్చెను. 1921—22 లో భూమిపన్నువలన 3౦౦ 1/2 లక్షల రూపాయిలును అడవులనుండి ౯ లక్షల ఆరు వేలును, సుంకములవలన ౧౭ లక్షల ౬౦ వేలును, రైల్వే నుండి ౧ లక్ష ౭౦ వేలును ఆదాయము వచ్చెను.

నేటి ౧౯౩౭—౩౮ సం॥ రపు అంచనాల ప్రకారము రాబడి యిది—

భూమిపన్ను	౩౦౦	లక్షలు
అడవులనుండి	౨౭	,,
సుంకములవలన	౧౩౭	,,
రైల్వేలవలన	33	,,

ఈ రాబడి రానురాను ఇంకను హెచ్చు కాగలదు. వర్తక, లాభము, వస్తు వ్యవస్థ కై (Capital outlay) ప్రభుత్వము చాల సొమ్మును వినియోగించుటయే దీనికి కారణము. మొత్తముమీద గత ౨ సంవత్సరములలో హైదరీగారు ఇట్టి వ్యవస్థలకై ౭౯౭౬ లక్షల వినియోగించి యున్నారు. ఈ మూలధనమునుండి వచ్చెడి రాబడిని, ప్రతి సంవత్సరము వ్యయము పోగా మిగిలిన సొమ్మును కూడబెట్టుట నేటివరకి సుమారు ౧౫ కోట్ల ధన నిధి (Reserve) సిద్ధమయియున్నది.

ఈ సిద్ధి, ప్రజాహిత శాఖలకు వలయు ధనము నొసగక, కేవలము లోభివలె ధనము సేకరించుటవలన కలిగినది కాదు. ప్రజాభివృద్ధికి పాటుబడు పరిపాలక శాఖలకు సమృద్ధిగ ధనము నొసగిన పిదప మిగిలిన సొత్తిది. ౧౯౨౧—౨౨ సంవత్సరపు లెక్కలను నేటి లెక్కలతో సరిపోల్చి చూచినచో ఈ విషయము విశదముకాగలదు. ౧౯౨౧—౨౨ లో రాష్ట్రవ్యయ మిటులుండెను.

మొత్తపు వ్యయము		౬౬౯	లక్షలు
పోలీసు	...	౫౭	,,
విద్య	...	౬౫	,,
వైద్యశాఖ	...	౬౬	,,
అభివృద్ధిశాఖ	...	౨	,,
పరపతి సంఘములు		౨	,,
వ్యవసాయము	..	౧	,,

నేటి ౧౯౩౭—౩౮ అంచనాల ప్రకారము ఈ శాఖలకై యిట్లు వినియోగింపబడు చున్నది.

మొత్తపువ్యయము...౭౩౮		లక్షలు
పోలీసు	...౬౨	,,
విద్య	...౬౯	,,
వైద్యశాఖ ..	...౧౯	,,
అభివృద్ధిశాఖ ...	...౧౧	,,
పరపతిసంఘములు ...	౨	,,
వ్యవసాయము	౭	,,

పై అంకెలవలన వివిధ ప్రజాహితశాఖలకై ధనము నేడే ఎక్కువగ ప్రత్యేకించుచున్నారని తెలియగలదు.

కొందఱు ౧౩౪౫ వ ఫసలీ ప్రభుత్వ నివేదిక గాంచి, అందలి లోపములను కొన్నిటిని జూపుచు, హైదరీగారిని ఖండించుచున్నారు. ఒకకోటి ౪౮ లక్షల ప్రజలును, సుమారు ౨౧ వేల గ్రామములును గల రాష్ట్రమున ౧౮౪ వైద్యాలయములు మాత్రమే గలవు; గ్రామములు సుమారు ౧౪ వేల కి వందలయందు చదివో యుండి; హైదరాబాదు నగరమున వేయింటికి పుట్టుకలకంటె ౧౨ చావులే యధికముగ నున్నవి; ౧౨ జిల్లాలలో మసూచిక ము ప్రబలముగా నున్నవి; విద్యా విషయమున జాతీయమా బడికిబోవు బాలురసంఖ్య ౧౭ నుండి ౧౫1/4 కుదిగిపోయినది; పాఠశాలలు ౫ 1/4 మైళ్లకొకటిచొప్పున గలవు. మున్సిపాలిటీలు తేవు; అభివృద్ధి శాఖలో కొంత అనవసరమగు వ్యయము జరుగుచున్నది. వ్యవసాయ శాఖకు రయితులకు ఎన్నిహిత సంబంధము లేదు; పరపతి సంఘములు నిదురబోవుచున్నవి మున్నగు నివేదికవలన బయలుబడిన లోపములకు హైదరీగారిని బాధ్యులుగ నెంచుచున్నారు. కాని యిది కేవల భ్రమము. పైన చెప్పబడిన శాఖలలో లోపములుండుట నిజమే. కాని వానికి హైదరీగారు జవాబుదారి కాజాలరు. ఆయా శాఖల పరిపాలకులే దీనికి బాధ్యులు.

హైదరీగారు ప్రజాహిత శాఖలు పరిపూర్ణోత్సాహముతో పనిచేయుటకై ధనమును సమృద్ధిగనొసగు చున్నారు. కాని ఆయా శాఖల యధికారులే తమకై ప్రత్యేకించబడిన మొత్తమును పరిపాటిగ వినియోగింప లేకున్నారు. ౧౯౩౬—౩౭వ సంవత్సరమున

విద్యాశాఖకు ౭౫ లక్షలు
వైద్యశాఖకు ౨౦ ,,
మున్సిపాలిటీలు అభివృద్ధిశాఖకు ౧౫ల.
పరపతిసంఘములకు ౩ ,,
వ్యవసాయమునకు ౨ ,,

ప్రత్యేకించిరి. కాని యీశాఖాధికారులు ఈ ధనమును పూర్తిగ వినియోగింపజాలకైరి. ఆదాయవ్యయపట్టికలో ఈ శాఖలకు అనుగ్రహింపబడిన ధనములో వెచ్చముకాక.

విద్యాశాఖలో ౭ లక్షల ౫౦ వేలు
వైద్యశాఖలో ౪ లక్షల ౧౦ వేలు
మున్సిపాలిటీలు, అభివృద్ధి శాఖలో } ౧౪ లక్షలు
పరపతి సంఘములలో ౫౦ వేలు
వ్యవసాయ శాఖలో ౧ లక్ష ౕ౦ వేలు

రూపాయిలు మిగిలిపోయెను. దీనిని గమనించిన నాకొవ్వరు హైదరీగారి ననలో భముచే ప్రజలకు సౌఖ్యము కలుగుట లేదని చెప్పజాలరు.

భారత దేశమందెచ్చటను లేని శ్రేష్ఠపు గు పద్ధతి నొకటిని హైదరీగారు మన రాష్ట్రపు ఆర్థిక విధానములో ప్రవేశపెట్టియున్నారు. అది ప్రతి శాఖకొడి గుత్తా పద్ధతి (Departmental contract) ఇతర రాష్ట్రములలో ఒకశాఖ ఉపయోగము కై ఆదయ వ్యయ పట్టికలో దయచేయబడిన మొత్తములో, వ్యయము కాక కొంతధనము మిగిలిపోయినచో, సంవత్సరాంతమున ఆసొమ్ము మరల ప్రభుత్వమువారికి సంక్రమించును. క్రొత్తసంవత్సరము ప్రారంభమున ఆశాఖవినియోగమునకు మరల వేరొక దానము చేయబడును. కాని హైదరీగారిటుల జేయక, ప్రతిశాఖతోడను, సంగతి సందర్భములబట్టి మూడునాలుగు సంవత్సరముల వఱకు గుత్తా నేర్పఱచిరి. దీనివలన, ఒక సంవత్సరము వెచ్చముకాక మిగిలిపోయిన ధనము, సంవత్సరాంతమున ప్రభుత్వమువారి పాల్బడక, ఆశాఖకే సంక్రమించును. క్రొత్త సంవత్సరమునకు యథావిధి అనుగ్రహింపబడిన ధనము కూడ ఈ శాఖ స్వాధీనములోనే యుండును. ఇట్లుగుత్త కాలములో, ఒకయేడు మిగిలినధన మింకొకయేడు ఉపయోగింప వచ్చును. ఈ పద్ధతి వలన ప్రజాహిత శాఖలకు ధనము సమృద్ధిగ లభించును. ఆకస్మిక అవాంతరము వలన ఒకయేడు చాలినంత పనిజరుగక ధనము మిగిలి పోవచ్చును. కాని ఆ మరుసటి వత్సరమున కొంచెము చురుకుగ జరిగి, ఆసంవత్సరపు అంచనా ధనముతోంబాటు నెక్కుడు మొత్తము కావలసి వచ్చును. అట్టిచో గత వత్సరపు నిశేషధనము ఆశాఖవారి కెంతయో లాభకారిగా నుండును. అదియునుగాక, ప్రభుత్వమువారు దయచేసిన ధనమంతయు సంవత్సరము లోపలనే వినియోగింపవలెననెడి తహతాహలముచే వివిధశాఖలు తొందర తొందరగా పనిచేసి కొంత వృథా వ్యయమునకు పాల్పడవచ్చును. కాని యీ గుత్తా పద్ధతివలన ఈ భయము తీరిపోయి, పనిచక్కగా, చేయబడును.

హైదరు నవాబువంటివారి క్షేమమీ విశేషమువలన ఆర్థికశాఖయే కాక రాష్ట్రపు ప్రజాహితశాఖలన్నియు నభివృద్ధిగాంచెను. ఉస్మానియా విశ్వవిద్యాలయ స్థాపన, మహబూబియా బాలికా పాఠశా[redacted] స్థాపన; నగరపు అభివృద్ధి శాఖా విధానము, హైకోర్టు భవన నిర్మాణము, వైద్యశాఖ సంస్కరణము; వీటి వసతి వస్తువులు; చాలవఱకు వీరి కృషిఫలితములే. ఇట్లే రాష్ట్రపు సర్వతో ముఖాభివృద్ధి పాటుపడును, వీరు రాష్ట్రవాసుల కృతజ్ఞతకు పాత్రులగుదురుగాత!

స్థానికవృత్తాంతములు

కానరెను

రెండు (౫౦) రూపాయలచొప్పున మూడు విద్యార్థి వేతనము (వజీఫా) లు పొందుటకు దరఖాస్తు దారులు కావలెను. ఈవిద్యార్థి వేతనములు ఏస్కూలు వ్యవసాయ శాలలు (కాలేజీలలో) ఇట్టి కళాశాలలు ఎట్టయినను ప్రభుత్వమువారే నిర్ణయించెదరు) కోర్సు పంపూర్తియగువరకు విద్యాభ్యాసము చేయుటకై యియ్యబడును. దరఖాస్తులు ఇమ్మువారు ముల్కీలు (దేశీయులు) గాను, యువకులుగను ఇప్పుడు చదువుకొనుచున్నవారు గానో లేక ఏదైనా కళాశాలలో (కాలేజీలో) చేరుటకు అర్హతకలవారు గానో ఉండవలెను. ఇట్టివారు తమయోగ్యతలను తెలుపుచు సర్టిఫికెట్లు (యోగ్యతాపత్రికల) తోను, నకళులతోను దరఖాస్తులు ౧౦ మే ౧౯౨౮ తారీఖువరకు జనాబు సదరు నాజము పొ హాయి సరిఆకె వహీర్సతు (పరిశ్రామికశాఖ) గారి వద్ద దాఖలు చేయవలయును. విద్యార్థి వేతనములు రాబోవు టరముయొక్క అరంభమునుండి జారీకాగలవు.

చార్లస్, ఇ. ఓ ఇతేను,
మదద్గారె నాజిమును
సనఅతు వ హిర్ఫతు, సర్కారు ఆలి

విద్యార్థివేతనము

ముషీరుదక్కను పత్రికాధిపతి సయిదాసు దకు కేశవరావుగారికి రాజా సర్ ప్రతాపగిర్జిగారు అమెరికాలో యాంత్రిక విద్య నేర్చుకొనుటకై నెల కు రెండు నూర్ల రూపాయల చొప్పున విద్యార్థి వేతనము దయచేసిరి.

నవాబ్ లుత్ఫుద్దౌలా బహాద్దరు

వీరు నవాబు అమీను జంగు బహాద్దరుగారి స్థానమున నియోగింపబడినట్లు తెలియుచున్నది.

హైకోర్టువద్దహనుమజ్జయంతి

౧౩ తారీఖున హైకోర్టు మందిరమునకు అంటియున్న హనుమదాలయములో హనుమజ్జయంతి జరుపబడినది. అనాటి సభను రికాబ్గంజ్ వాస్తవ్యులగు ... ఉండిరి. శ్రీయుత కాశీనాథ వైద్యా వినాయకరావు విద్యాలంకారుగార్లు ఉపన్యసించిరి.

వ్యాయామశాల

హనుమజ్జయంతి నాడు రికాబ్గంజ్ బజారులో కొత్త వ్యాయామశాల స్థాపించినట్లు తెలియుచున్నది.

వసంత ఉపన్యాసములు

ఈ వసంత ఋతువులో హైదరాబాదులో వివేకవర్ధని హైస్కూలు ప్రాంగణమున సాయం త్రము ౭ గంటలకు ఉపన్యాసము జరుపు వీర్పాటులు చేయబడినవి. ఉపన్యాసకుల పేర్లు విషయములు ఇవి:—

శని ౧౪ ఏప్రిలు	సర్వేపల్లి రాధాకృష్ణన్ గారు విషయము. "కర్మ యోగము" (మహారాష్ట్రము)	
ఆది ౧౫	,, ప్రొఫెసర్ హనుమంతరావు ఎం. ఏ.	
	,, పురాతనదక్కనులో హిందూరాజ్యములు" (ఇంగ్లీషు)	
సోమ ౧౬	,, వినాయకరావు విద్యాలంకారుగారు "మనోవిజ్ఞానశాస్త్రము" (హిందీ)	
మంగళ ౧౭	,, వామన్ నాయక్ గారు బి.ఏ.,ఎల్.ఎల్.బి. "ఎంగ్లీషు నవీనయుగ సంస్కారిచరిత్ర" (హిందీ)	
బుధ ౧౮	,, కాశీనాథరావు వైద్యగారు ఎం.ఏ. ఎల్ ఎల్ బి. "ధర్మము కొరకు సంఘర్షణ"	
గురు ౧౯	,, యం. హనుమంతరావుగారు "గ్రంథాలయోద్యమము" (తెలుగు)	
శుక్ర. ౨౦	,, దిగంబరరావు బిందూ గారు "దేశాభిమానము స్వాతంత్ర్యాభిమానము" (మహారాష్ట్రము)	
శని ౨౧	,, అక్షయరావుగారు బి. ఏ. ఎల్. ఎల్. బి "సాహిత్యమీ విద్య" (హిందీ)	

విజ్ఞాన పిపాసులగు వారందరును విచ్చేయ ప్రార్థితులు అని వసంత వ్యాఖ్యానమాల కార్యదర్శిగారు తెలుపుచున్నారు.

నవాబ్ అకీలుజంగ్ బహాద్దరు

ప్రభుత్వ సభలో నొక సభాసదులగు వీరు నిలగిరి ఎండకాలము గడపుటకు వెళ్ళినారు. అచ్చటనుండియే తమ కర్తవ్యముల నిర్వహింతురు.

శాసననిర్మాణసభ

గతివారమున (౪-౪-౨౮) ఈసభ సమావేశ మైనప్పుడు కోర్టు ఫీజుల ఖానూను అంగీకరింపబడినది. పూర్వము ఈ ఖానూను ౪ సంవత్సరముల క్రింద అంగీకరించబడి యుండెను. దానిలో నిప్పుడు సవరణలు చేయబడినవి. దుకారి జంతువుల ఖానూ నొకటికూడ అంగీకరింపబడినది. దస్తావేజుల రిజిస్ట్రీని గురించిన ఖానూనునందు కొన్ని మార్పులు జరిగినవి

సారాబట్టీలను పట్టుకొనుట

ప్రభుత్వముయొక్క ఆబ్కారి శాఖవారు ఇటీవల నల్లగొండ భోనగిరి ప్రాంతములో ౨౨ దొంగభట్టీలను పట్టుకొనిరి.

మిస్టర్ ఆర్మ్‌స్ట్రాంగుగారు

సదరు నాజము కోత్వాలిగారగు వీరు నీలగిరిలో ఎండకాలము గడుపవలచి ప్రభుత్వమువారి అంగీకారము పొందినారు. పనులు అచ్చటినుండియే చేసెదరు.

కాజీపేట బల్లార్షా రైలుమార్గము

ఈ రైలు మార్గముయొక్క నిర్మాణము పూర్తియైనందున ౧ మేనుండి రాకపోకలారంభమగుననియు, దీని యారంభోత్సవము శ్రీ నిజాము ప్రభువుగారి హస్తములతో జరుప బడునని యు తెలియు చున్నది

ప్రభుత్వ సభాధ్యక్షులు

మహారాజా సర్ కృష్ణప్రసాదగారు ఏప్రెల్ ౧౬ వ తేది రాత్రి ౧౦ గంటల స్పెషల్ రైలునందు నిజామాబాదునకు పర్యటనార్థమై వెడలెదరు. అచ్చటనుండి నాందేడు, పర్భని, హింగోలి, జాల్నా పరతూర్, ఔరంగాబాదులను వెడలి మే రెండవవారమున తిరిగి విచ్చేయుదురు.

సర్ భూపేంద్రనాథ మిత్రాగారు

బ్రిటిషిండియా అర్థిక శాఖా మంత్రులగు సర్ భూపేంద్రనాథ మిత్రాగారు పతీసమేతులై ఎల్లోరా, అజంటా గుహలను దర్శించ ౧౭ వ ఏప్రెల్ నాడు రానున్నారు

హెరాల్డుమాన్‌గారి ఉపన్యాసము

డాక్టర్ హెరాల్డ్‌మాన్ డి, యస్, సి గారు నిన్నటిదినము సాయంకాలము ౭ గంటలకు వై. ఎం, సి, ఏ హాలునందు „పసిపాపల మరణము” నుగూర్చి ఉపన్యసించుచు చిన్నతనమున పిల్లలకిచ్చు పాలు పరిశుభ్రములైనవిగా యుండుటలేదనియు, లేనిచో పిల్లలు మరణమున కిదియే కారణమనియు తెలుపుచు ఘంటాకాలము వరకు నుపన్యసించిరి

సిద్దికీగారికి విందు

బొంబాయి పట్టణమునుండి వెలువడుచున్న “ఇండియన్ నేషనల్ హెరాల్డ్‌పత్రికా” సహాయ సంపాదకులగు మహమ్మదు సిద్దికీగారికి హైదరాబాదు పత్రికా రచయితల పక్షమున మొన్నటిదినము సాయంకాలము ఉపహార విందొసగబడెను. మాడపాటి హనుమంతరావు పంతులుగారు మున్నగు ప్రముఖులు సభ నలంకరించియుండిరి

ఖమ్మం వకీళ్ల పిరికిదనము

సంఘ సంస్కరణ సభ జరుపుటకు అరుగుకూడ లభింపకపోవుట

సభకు విచ్చేయుమని వేడుచు పంపిన మనవులు, నోటీసులు, గాంచి వకీళ్లు మూలదాగికొనుట

ప్రజలలో నిట్టి భయమును పోగొట్టు యత్నము లత్యావశ్యకము

మ॥ రా॥ శ్రీ. ......గారికి

శాస్త్రుల ఈశ్వరుడు వ్రాయు విన్నపము శ్రీమతి యామినీ పూర్ణ తిలకమ్మగారును, నేనును, యేరు పాలెమునుండి తిన్నగ ఖమ్మంమెట్టు వెళ్లినాము అచ్చట వకీళ్లు గాని, విద్యార్థి సంఘమువారుగాని మమ్ము ప్రోత్సహింపలేదు. నిరుత్సాహ పరచి యిచట సభయే జరుగదని సభను జరిపించుటకు భయపడినారు కారణము నైజాం పరిస్థితు లిట్టివని యు, ఇదివర కెప్పుడును ఇట్టిసభ జరుగలేదనియు భీతిని కలుగ జేసినారు వీరిట్లు నిరుత్సాహపరచినను, ఎట్లయినను. అచ్చట సభజరిపి వెళ్ల వలయునని అనేకవిధముల ప్రయత్నించి ఒకనాడు కళావంతుల యిండ్లకువెళ్లి కొందరిని ప్రోత్సహించి శ్రీరామాలయమున కళావంతుల సభను సమావేశ పరచితిమి. సభకు సంఘములు సుమారు ౩౦ మంది వచ్చిరి. అందు స్త్రీలే అధికము ఈ దినమే వెళ్లవలెనని తలంచితిమిగాని మా బంధువులు కొంత సహాయము చేయుదుము అని అడుగుచే అగి మా సంఘములను పరకులను అయిన బెల్లంకొండ వీరయ్యగారు మరునాడు వీధియందు ఒకసభ ఏర్పాటు చేయుటచే అచ్చట సాంఘిక ధర్మములనుగూర్చి యుపన్యసింతమనియు నోటీసు పంపినను టముటమా వేయించినను సభకు వచ్చుటకుగూడ వకీళ్లు భయపడిరి. విద్యార్థులు ఉపాధ్యాయులు, ప్రజలు విశేషముగ వచ్చిరి. మీటింగుకొరకు ఏర్పరచిన అరుగుగూడ కూర్చునుటకు ఇయ్య భయపడినందున వీధియందు ఒకచెట్టుకింద సభ జయప్రదముగ జరుప బడినది.

కేవలము సాంఘిక సభలు జరుపుకొనుటకుగూడ ఇచ్చట వకీళ్లు అంతగా భయపడ నేలనో తోచకున్నది. అప్పుడప్పుడు భాషాభివృద్ధి గ్రంథాలయములు ఇతరసాంఘిక విషయములనుగూర్చి ఉపన్యాసములు నైజాము గ్రామములం దిప్పించు చుండినగాని ప్రజలకుగల ఈ భయము పోనేరదు.

తరువాత మధిరలో గూడ నొక యుపన్యాస సభ జరుప బడినది. ఇచ్చటివకీళ్లు ఉత్సాహముగ పాల్గొని సభను జయప్రద మొనర్చిరి. కాని ఒక యుపన్యాసకుడు నైజాం ప్రభువుగారు సభలను జేసికొనుట కధికార మిచ్చినందులకు తను యుపన్యాసమున సంతోషమును దెలిపిరి ఈసభకు నైజాం ప్రభుత్వపు ప్రత్యేక యుత్తరువు లేమియులేవు. స్వతంత్రించినదే కాని ప్రజలలోమాత్రము చాల భీతియున్నది. ఇది తొలగిపోవ తమరు ప్రయత్నించవలయునని కోరుచున్నాను.......

శాస్త్రుల ఈశ్వరుడు

గద్వాలసంస్థానము

(స్వకీయ విలేఖరి)

పాములుకాలుట

గద్వాలలో సంస్థానమువారి గుఱ్ఱములు ఎద్దులు మున్నగు పశువులకై తెప్పించియుంచిన పాములు గతవారము అకస్మాత్తుగా కాలి భస్మమై పోయెను. ఇది మనుష్యులతోనైన పనియో ఈ దెయ్యము చేసిన పనియో నిర్ణయింప వీలు కాలేదు.

బ్రాహ్మణ సంతర్పణ

ఇట్లు కాలుట అసంగతమనియు ఒక వేయిమంది బ్రాహ్మణులకు భోజనము పెట్టిన యీ ప్రమాదమునకైన కారణము శాంతించుననియు నిచ్చట సిద్ధాంతులు నిర్ధారణ చేసిరి. మహారాణీగారగు శ్రీ శ్రీ ఆదెమ్మయ్యగారి ఆదేశప్రకారము బ్రాహ్మణ సంతర్పణ చేయించుచున్నారు.

జాతర

ఈ సంస్థానములోని వల్లూరు అను గ్రామములో గోవిందస్వామి అనునొక సాధువు మూడు సంవత్సరములనుండి జాతర సాగించుచుండెను సాపమత గతించెను. ఈ సంవత్సరము మహారాణీగారు ఆ జాతరను ౨౫ నాడు సాగించవలెనని యాజ్ఞయిచ్చి దాని సహాయార్థము ౫౦౦ రూపాయిలిచ్చిరి. పంచమివరకు కొందరు ఎండమున జాతరకు వచ్చిచేరిరి. కాని యింతలో తారీఖు శ్రీమతి రాణిగారి యాజ్ఞచే సప్తమికి మారియుండెను వచ్చినవారికి చాల అవస్థ ఆయ్యెను.

మలిక్ యార్ జంగ్‌గారు

వీరు గత వారమునాడు గద్వాలను వదలి హైదరాబాదులో మాల్గుజారిలోకి వెళ్లిరి వీరు పోవునప్పుడు ౫౦౦౦ రూపాయీలు గ్రామములో పక్కీర్లు, నౌకర్లు చాకర్లు మున్నగువారికి దానముచేసిరి. రైలు స్టేషనుకు సుమారు ౧౦౦౦ మంది వీడ్కోలుకు వచ్చియుండిరి. కొందరు బీద స్త్రీలుకూడవచ్చి యేడ్వదొడగిరి. పోలీసు మొహతిమీము గారును వచ్చియుండిరి వకీళ్లు; సౌగదారులు మున్నగువారు వచ్చియుండిరి, ఆనేకులు కంటనీరు పెట్టుకొనిరి. మలిక్యారు జంగు గారుకూడ కంటనీరిడిరి.

అజీజ్ జాల్ హసన్

పిరిపావమున అజీజ్ హసన్ గారు తాలూక్దారుగా వచ్చియున్నారు వీరిదివరకు హైదరాబాదులో హోము సెక్రటరీ కచ్చేరిలో మదద్గారుగా నుండిరి. వచ్చి వారముకూడ కాలేదుకాని వకీళ్లు మున్నగువారి యభిప్రాయము మేమున వీరు బాగుగ తినువారు కారట్లున్నది ఒకరి సిఫారసు వినరు. సౌమ్య స్వభావులు ప్రతిదినము శ్రీ రాణీగారి సాన్నిధ్యమునకేగి యాజ్ఞ నవలంబించుచున్నారు.

తుల్జాపురము

టాస్కరుగారు మెచ్చుకొనిన నాటకశాలను తాలూక్దారుగారు కూలగొట్ట ఆజ్ఞనిచ్చుట

"ఇల్లు వేరొక యుద్దేశముతో గట్టబడుచున్నది" యనువిషయముతో నిట్టి ఉత్తరవుచేయుట

(ఒక . లేఖరి)

ఇది ఉస్మానాబాదు [illegible] వర్తమానము.

ఇచ్చట నొకఫర్మ్ గ్రంథాలయము ౧౯౨౦ లో స్థాపింపబడినది. మహారాష్ట్రుల సేవలు దీనివలన ఘనము పొందుచున్నారు. ఎందరో తహసీల్దార్లు, తాలూకాదార్లు, [illegible] గారు వైద్య శాఖాధ్యక్షులగు డాక్టరు [illegible] గారు ఈ గ్రంథాలయము చూచి మంచి అభిప్రాయము నిచ్చినారు. ఇందూరు సంస్థానముయొక్క గ్రంథాలయ రక్షకుడును ఈ సంస్థను చూచి తన యభిప్రాయము ప్రకటించినారు. ఈ సంగతులు ఉపోద్ఘాతముగ వ్రాసితిని.

కొంతకాలము క్రిందట గ్రంథాలయమునకు కొరకొక మందిరమును దానితోపాటు నాటకశాలాభవనము కట్టుటకు కార్యదర్శి కల్యాణకర్ గారు ఉద్దేశించిరి. తహసీల్దారు గారు సెలవిచ్చిరి. పని ఆరంభింపబడినది. మునారు పాల్గువేల రూపాయలు ఖర్చు తేలినవి. [illegible] యంతయు కొంత గోడలు పూర్తియైనవి. నాటక శాలయొక్క లోపలి భాగము పూర్తియైనది. కొంత పెరుగు పనిమాత్రము నిలచియుండినది.

ఇంతలో గ్రంథాలయ [illegible] తాలూకదారు క్రొత్తవారు వచ్చిరి. వీరి పేరు మౌల్వీ మొయినుద్దీన్ గారు (వీరి మీద [illegible] షికాయతుల యు మిస్టర్ టాస్కరుగారు విచారణ చేయుచుండిరి) ఈ తాలూకదారుగారికి గ్రంథాలయ కార్యదర్శిగారికిని స్థానిక దేవాలయములో [illegible] ప్రవేశించు గూర్చి విషయమున అభిప్రాయభేదము కలిగెను. తాలూకదారుగారు కట్టిన నాటకశాలను పడగొట్టుటకు ఆజ్ఞాపించిరి. వారి అధికారులు ఈ [illegible] కట్టగూడదని [illegible] పోలీసు వారి సహాయకులలోని ముఖ్య కారణము ఏమనగా "ఈ యిల్లు వేరొక యుద్దేశముతో కట్టబడుచున్నది" అనునదియే!! నాటకశాల కట్టినచో [illegible] గ్రంథాలయము పోషింపబడునని తలంచెను. గ్రంథాలయ [illegible] ముందెడి. అసలు ఈ యుద్దేశముతోనే దీని కట్టించుటకు కల్యాణకర్ (కార్యదర్శి) గారు [illegible] సుబేదారు (ఔరంగాబాదు) గారికి ఈ విషయములు గ్రంథాలయ కార్యదర్శి చెప్పుకొనిరి. [illegible] టాస్కరుగారు స్వయముగ మందిరము చూచి సంతసించిరి. కాని తాలూకాదారు గారి నిర్ణయమును [illegible] మారలేదు. [illegible]!!

ఇచ్చటి తుల్జాభవాని ఆలయము [illegible] మహారాష్ట్ర దేశమునందు [illegible] అత్యంత ప్రసిద్ధముగా [illegible] వంశములవారికి దేవి ఇష్టదైవము [illegible] హిందూ సామ్రాజ్య స్థాపకులగు శ్రీ శివాజీ మహారాజు గారికి దేవికి పరమ భక్తులుగా నుండిరి. వారొనర్చిన హిందూ సామ్రాజ్య స్థాపనము దేవి ప్రసాదము [illegible] జనులు విశ్వసించుచున్నారు. ఇచ్చట ప్రతి సంవత్సరము [illegible] జరుగుచుండును.

నలగొండ

౧

గ్రంథాలయ వార్షికోత్సవము జరుపుట

తంటాలు జరుగునవేమో భయము

నీటిగొట్టములు పెట్టుట చిన్నపడకతో సాగుట

(ప్రత్యేక విలేఖరి)

స్థానిక గ్రంథాలయ వార్షికోత్సవము

ఈ విషయమున సభ్యులు నిరుత్సాహులుగా నున్నారని శ్రీ అప్పలు తొలూకుదారుగారు అధ్యక్షులుగా నుండుటకు కోరబడగా, వారు ఇదిగో అదిగోనని సెలవు ఇచ్చిపిరట. గ్రంథాలయ విషయములను కొందరు తంటాల వ్యాపారముగా తలచు చున్నారట. విద్యల ప్రోత్సాహ పరచవలసిన అప్పలు తొలూకుదారుగారు స్థానికుల నిరుత్సాహ పరుపకుందురు గాక!

నీటిగొట్టములు

నల్లగొండలో నీటి గొట్టములు పెట్టించుటకై గొప్ప ప్రయత్నము జరుగుచున్నది. కావి త్రవ్వించుట మాత్ర మారంభమైనది. ఈపురమున ఇంటింటను బావులుగలవు. వానిలో మంచినీరు ఉన్నది ఏరు లోతుగకూడ లేదు. ఇప్పుడు నీటి గొట్టములకై ద్రవ్యము వ్యయము చేయుటకంటె ఈ తాలూకాలోని దిమ్ము, ఉప్పునీటికి ఖ్యాతి వహించి నదియునకు సూర్యాపేటలో గొట్టములు పెట్టించుట చాల బాగుగ నుండును. కాని ఇష్టము దొరతనము వారిదికదా! వారెప్పుడు పెట్టించదలచిన అప్పుడు పెట్టింతురు! వారుమాత్రము ఏదైన కారణము లేనిదో ఇట్టి సంకల్పము చేయుదురా?

సెలవులు

ఈమధ్య మాకు ఇలాకా కచ్చేరీలకు సెలవులు ఎక్కువగా దొరకుచున్నవి. లోకల్ఫండు మొహతమీముగారు చనిపోయినందున సోమవారమునాడు సెలవు అయినది. ఎవరు నాజమెహలు (విష్ణుపురం గల్లు) గారి మరణమునకుగాను దుఃఖించుటకు బుధవారమునాడు సెలవు దొరకినది. ఈ రెండు దినములలోను, అదాలతు కచేరీలుమాత్రము మూయబడలేదు

సుఖదుఃఖములు

బుధవారమునాడు పైన చెప్పిన వ.కిఫ కారణమువలన సెలవు దొరికియుండగా అదేనాడే సాయంత్రము జనాబు అప్పలు తొలూకుదారుగారు గ్రామములోని పెద్దలకువిందు (అట్ హోము) చేసిరి. ఈ విందు స్థానిక పోలీసు మొహతమీము గారగు మూర్త్యేజాన్ సాహెబ్ గారికి బదిలీ అయినందున వారిని వీడ్కొల్పు సందర్భమున చేయబడినది ఈవిధము సంతోష విచారము రెండును ఒకమారే కూడినవి.

పోలీసు మొహతమీమ్ముగారు

ప్రాచీన స్థానమున శ్రీయుత ప్రధానుగారు పోలీసు మొహతమీముగా నిరుడరట ఇప్పుడు బదిలీ అయిన మొహతమీముగారి కాలమున నే సూర్యాపేట సభలు అపబడి యుండెను తిరుమలలో సభలు జరుగునట్లు క్రొత్త అధికారిగా వత్తురు. వారికాలమున నైన సభలు జయప్రదముగా జరుగును గాక యని జనులు ప్రార్థించుచున్నారు

కేంద్రసంఘ కార్యదర్శి

గత సోమవారమునాడు మిరిప్పలికివచ్చి సూర్యాపేటవెళ్ళిరి. మరల బుధవారమునాడే మార్గమున హైదరాబాదు వెళ్ళినారు. శ్రీయుతులు శ్రీనివాసరెడ్డి పులిజాల రంగారావుగార్లు వీరికి ఆల్పాహారము విందులొసగి సమ్మానించిరి,

---

ప్రకటన

జటప్రోలు సంస్థానము (అదాలతు మున్సఫీనుంచి)

చుకారీకోడె

యీ సమస్థానములో చేరినది గద్రాము మునుంచి వక ఫుల్లబొల్లి కోడె ౫-౭ సంవత్సరముల వయస్సు ౧౭ అంగుళముల పొడుగైన చక్కని కొమ్ములు ౫-౨ అంగుళముల యెత్తు కుడిచెవ్వుకొన కోర్గిగా కొయ్యబడినది. చుకారీగా యీమహాక్కు మాకు వచ్చియున్నది. తారీఖు ౧౭ ఖుర్దాదు సన్ ౧౩౩౭ ఫసలి రోజున కొల్లాపురములో అది హర్రాజు చేయబడును. యీలోపల యెవరైన వారసులున్న యెడల హాజరై కోడెను పొందవలసినది.

ఉచితము! ఉచితము!

టైము పీసు గడియారము ఉచితము.

ప్రస్తుతము వాచిమార్కెట్టులో నున్న గొప్ప పోటీ వల్ల మా కంపెనీ 1927 మాడల్ 22 క్యారటు బంగారు వన్నెగల రిష్టువాచీ (స్విసు మాడల్) కొను వారికి, బలమయిన మెకానిజం కలిగిన ఒక సుందరమయిన టైము పీసును ఇనాముగా నొసంగ దలచితిమి. మా రిష్టువాచి వారము దినములు పరీక్షించినను ఒక్క నిముషమయినను తేడా కనబడక తాచినటుల సరిగా పనిచేయును. 7 సంవత్సరములు గ్యారంటి. నేడే తమ ఆర్డరును పంపుడు.





సరిగా పనిచేయదని చూపినచో సొమ్ము తిరిగి వాపసు చేయబడును రిష్టువాచి ధర రు 7-8-0.

తపాలా ఖర్చులు ప్రత్యేకము.

హాస్పి వాచ్ హౌసు,

పోస్టుబాక్సు నం. 131 మద్రాసు

జాబులు

మ॥ రా॥ శ్రీ గోలకొండ పత్రికాధిపతి గారి సన్నిధిలోనికి

అయ్యా గోలకొండ పత్రిక ౫ సంచిక ౫ పేజీలో స్థానిక వృత్తాంతముల క్రింద ఇస్లాము మతమును స్వీకరించుట అనే విషయములో చెప్పబడిన లక్ష్మణసింగ్ అను వ్యక్తి నేను అనుకొని కొందరు నాకు వ్రాసియున్నారు. యథార్థ మేమనగా పైవార్తలో చెప్పబడిన లక్ష్మణసింగ్ నేనుకాను. కొందరివలన చెప్పబడినదో తెలియదు. ఈ విషయమున నా మిత్రులకు భాగసాటుకు తోలుగిపోవు గాక. దయచేసి ఈ సంగతిని తమ గోలకొండ పత్రికలో ప్రకటించిన కృతజ్ఞతా బద్ధుని చేయుదురుగాక

ఇట్లు
విధేయుడు
లక్ష్మణసింగ్

కావలెను

మేనేజరు
గోలకొండ పత్రికాఫీసు

REG. No. N. 45. **REG. No. M. 2185**

గోలకొండ పత్రిక

శ్రీయుత

STAMP.

Printed and Published by K. Balakrishna Reddy at the Golkonda Press, Troop Bazaar, Hyderabad D